నేడు జీహెచ్‌ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

సీఐకి సత్కారం



కూకట్‌పల్లి సీఐ రాజేశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కర్క నాగరాజుతో లేబర్‌సెల్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు

ఫతేనగర్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు ఆదివారం కూకట్‌పల్లి సీఐ రాజేశ్‌ను కలిశారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జక్కుల అశోక్, రమేష్ పాటిల్, కర్క మహేష్, మున్నా, జగన్ నాగరాజు వెంట ఉన్నారు.

గాయత్రీనగర్ సంక్షేమ సంఘ సమావేశం



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యులు

అల్లాపూర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ కాలనీ సంక్షేమసంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. కాలనీలోని సీనియర్ సిటిజన్స్ బిల్డింగ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సుమారు వంద మంది సభ్యులు పాల్గొన్నారు. ప్రస్తుత కమిటీ సభ్యుల నియమిత కాలపరిమితి ముగుస్తుండటంతో కొత్త కమిటీ నియామకానికి జరగాల్సిన ప్రక్రియ, అందుకు ఓటర్ల జాబితా తయారీ వంటి అంశాలను చర్చించిన సభ్యులు కొత్త ఓటరు నమోదుకు 9 మార్చిని చివరి తేదీగా నిర్ణయించారు. మార్చి 23న కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరంతో సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని కూడా సమావేశం తీర్మానించింది. సమావేశంలో ప్రస్తుత కమిటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రానున్న నాలుగేళ్లలో హామీలన్నీ నెరవేరుతాయి

- కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్



బాలానగర్ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌తో నాయకులు

బాలానగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు లాల్జి దేశాయ్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ప్రతీ నెలా మూడో ఆదివారం పార్టీ కార్యాలయాల వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం బాలానగర్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే సాగు నీటి ప్రాజెక్టులు, ఐటీరంగ అభివృద్ధి ఆర్థిక సంస్కరణలు జరిగాయని గుర్తు చేశారు. రానున్న నాలుగేళ్లలో రేవంత్ సర్కారు పాలనతో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఇచ్చిన హామీలన్ని నెరవేరుతాయని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాకు అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, మహిళా నాయకురాలు పుష్పమ్మ, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, సేవాదళ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి వాజిద్ పాష, అంజద్, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు, మహిళలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరుకావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కోరుతున్న దళిత ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు

భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

దుండిగల్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): దళిత సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని 6వ నుంచి 10వ తరగతి వరకు ప్రత్యేక పాఠ్యాంశాలుగా చేర్చాలని దళిత ఐక్య కార్యచరణ కమిటీ డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం నిత్య పూలమాల కార్యక్రమం మూడు వందల రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మార్చి 1 శనివారం ఉదయం 11 గంటలకు సూరారంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రావు భవన్‌లో జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరుకావాలని దళిత ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు ఆదివారం ఆయనను కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.జేమ్స్ అశోక్, అమర్‌బాబు, ఐలయ్య, రత్నం, యాదగిరి ఉన్నారు.

ఘనంగా శివలింగ ప్రతిష్ఠాపన

దుండిగల్ మున్సిపాలిటీ గాగిళ్లాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఆదివారం శివలింగ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ పూజల్లో దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంభీపూర్ కృష్ణ, నాయకులు కుంటి నాగరాజు, సుధాకర్‌రెడ్డి, జక్కుల శ్రీనివాస్, నల్తూరి కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, జీతయ్య, తిరుమలేష్, మురళీ, అశోక్, లక్ష్మణ్, ఈశ్వర్, గ్రామ ప్రజలున్నారు.

మిసెస్ మిటాలీ సందడి

- ఒక స్టోర్ ప్రారంభోత్సవంలో మిసెస్ మిటాలీ అగర్వాల్



హైదర్‌నగర్, ఫిబ్రవరి23 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కాలనీలో ఓ కార్యక్రమంలో మిసెస్ మిటాలీ అగర్వాల్, మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత-2025 ఆదివారం సందడి చేశారు.

ఎక్కడపడితే అక్కడ చెత్త..

ఇక కుదరదు..

- రోడ్లపై చెత్తవేస్తే రూ.వేయి జరిమానా
- పాయింట్‌లను గుర్తించి సీసీకెమెరాలు ఏర్పాటుచేస్తున్న మున్సిపల్ అధికారులు



చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో చెత్త నిల్వలు నిత్యం రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల మున్సిపల్ అధికారులు చెత్త కుప్పలను తొలగించి.. పరిశుభ్రం చేసిన గంటల వ్యవధిలోనే మరికొన్ని చెత్త కుప్పలు అక్కడ కనిపిస్తాయి. ఒకవైపు జీహెచ్‌ఎంసీ అధికారులు పలుమార్లు కాలనీలో అవగాహన కల్పించినప్పటికి కొన్ని చోట్ల ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. పారిశుధ్య కార్మికులు సైతం రోడ్లపైనే చెత్త వేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాంతో కూకట్‌పల్లి మున్సిపల్ అధికారులు వారిని గుర్తించి జరిమానాలు విధించాలని నిర్ణయించారు. దానికి తగ్గట్టుగా ప్రణాళికలు కూడా సిద్ధం చేశారు.

మైక్ ద్వారా సందేశం

పారిశుధ్య నిర్మూలనలో భాగంగా మున్సిపల్ అధికారులు రోడ్లపైన చెత్త వేసేవారిని గుర్తించే దిశగా చర్యలు ప్రారంభించారు. దానికి తగ్గట్టుగానే ముందుగా ఎక్కడెక్కడ రోడ్లపైన చెత్త వేస్తున్నారో ఆ పాయింట్‌లను గుర్తించారు. అందులో భాగంగానే వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ ఎదురుగా ఉన్న నాలా వద్ద చెత్త కుప్పలు వేస్తున్నట్లు పారిశుధ్య సిబ్బంది గుర్తించారు. అక్కడ పోల్ ఏర్పాటు చేసి, సీసీ కెమరాలను బిగించారు. దానిని అనుసంధానిస్తూ మైక్‌ను కూడా



వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ఎదురుగా నాలావద్ద సీసీకెమెరా, మైక్‌సౌండ్ సెట్ బిగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఏర్పాటు చేశారు. హలో.. హలో ఇక్కడ చెత్త వేస్తే సీసీ కెమెరాలో రికార్డ్ అవుతుంది.. చెత్త వేసిన వారికి రూ.1000 జరిమానా విధిస్తాం అంటూ మైక్ ద్వారా నిరంతరం సందేశం వస్తుండటంతో ప్రజలు అ



నాలా సమీపంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

ప్రమత్తమౌతున్నారు. అక్కడ చెత్త వేసేందుకు ప్రజలు జంకుతున్నారు. పూర్తిస్థాయిలో మార్పు రానప్పటికి అక్కడ బిగించిన సీసీ కెమెరా.. మైక్ సౌండ్‌తో ఐడియా మాత్రం సత్ఫలితాలు ఇస్తుందని మున్సిపల్ అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో మరికొన్ని చోట్ల.. కూకట్‌పల్లి పరిధిలో ఎక్కువగా చెత్తవేస్తున్న ప్రాంతాలను ఇప్పటికే అధికారులు గుర్తించారు. అన్నిచోట్ల సీసీ కెమెరాలు, మైక్ సౌండ్ సిస్టమ్ బిగించేందుకు కసరత్తు ప్రారంభించారు. వీటికి ఒక్కదానికి సుమారు రూ.10 వేల వరకు ఖర్చు వస్తుండటంతో అధికారులు సీఎస్ఆర్ నిధుల ద్వారా సేకరించి అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.

జరిమానాలు చెల్లించాల్సిందే

రోడ్లపైన చెత్తవేసే వారిపై తప్పక జరిమానాలు విధిస్తాం. ప్రతి కాలనీకి జీహెచ్‌ఎంసీ సిబ్బంది చెత్త సేకరణ వాహనాలు నడుపుతున్నారని కాలనీవాసులు చెత్తను వాటిలోనే వేయాలి. క్లీన్ కూకట్‌పల్లి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రజల సహకారం మాకు ఎంతో అవసరం. రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడా కూడా చెత్త వేయరాదు. చెత్తవేస్తున్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించాం. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాసరావు, శానిటేషన్ డీఈ, కూకట్‌పల్లి

ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

- కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి వారికి వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మా యాదవ్ పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం ఓల్డుబోయినపల్లి ఈద్గా వద్ద రెలియన్స్ డేటూడే కేర్ పాలీ క్లినిక్ నిర్వాహకులు వాజీద్, ఇలియాజ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ముద్దం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరంలో అన్ని వైద్య పరీక్షలు చేయడం అభినందనీయమన్నారు.



శిబిరంలో బీపీ పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ ముద్దం

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్ లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.18, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.28, బజ్జి మిర్చి రూ.20, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.18, గోబి పువ్వు రూ.18, దొండకాయ రూ.40, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.18, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.21, కీర రూ.18, దోసకాయ రూ.23, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.35, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.20, నిమ్మకాయలు రూ.40-50, మునగ కాయలు రూ.8-10, పచ్చిబఠాణి రూ.35, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.180, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.160, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.75, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

వ్యక్తి అదృశ్యం



కాజపాక శ్రీనివాస్

హయత్‌నగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటికి వెళ్లిన తన భర్త ఇంతవరకు తిరిగి రాలేదని భార్య హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేటలోని శాంతినగర్ నివాసి కాజపాక శ్రీనివాస్(32) రోజువారి కూలీ. ఆరేళ్ల క్రితం మమతతో వివాహం జరగగా ఇద్దరు పిల్లలున్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసైన శ్రీనివాస్ మద్యం మత్తులో భార్య మమతతో గొడవపడుతున్నాడు. శనివారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన భర్త శ్రీనివాస్ ఇంతవరకు తిరిగి రాలేదని అతని భార్య మమత హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

మతిస్థిమితం లేని మహిళ..



నోముల అలివేలు

హయత్‌నగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): తన అక్క కుమారుని ఇంటికి వచ్చిన మతిస్థిమితం లేని మహిళ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని వరుసకు కుమారుడైన వాకి టి వెంకటేష్‌రెడ్డి హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చౌటుప్పల్ ప్రాంత నివాసి నోముల అలివేలు(43)ఈనెల 2న హయత్‌నగర్‌లోని ప్రగతినగర్‌లో నివాసముంటున్న తన అక్క కుమారుడైన వాకిటి వెంకటేష్‌రెడ్డి ఇంటికి వచ్చింది. కొంతకాలంగా ఆమెకు మతిస్థిమితం సరిగ్గా ఉండడం లేదు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లిన అలివేలు తిరిగి రాకపోవడంతో వెంకటేష్‌రెడ్డి హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం చేసిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గచ్చిబౌలి స్టేడియంలో 2కే, 5కే రన్



జెండా ఊపి రన్‌లు ప్రారంభిస్తున్న సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్, ఎన్‌జీఓ సంస్థ వ్యవస్థాపకురాలు, హేమలత విజయరాఘవన్



రన్‌లో పాల్గొన్న ఉత్సాహవంతులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పిల్లల భద్రత, విద్యను పెంపొందించే ప్రయత్నంలో భాగంగా సంకల్ప ఎన్‌జీఓ సంస్థ ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో 2కె, 5కె రన్ నిర్వహించారు. రన్‌లో సుమారు 1700 మంది ఉత్సాహవంతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి.జోయెల్ డేవిస్, సంకల్ప ఎన్‌జీఓ సంస్థ వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు హేమలత విజయరాఘవన్ హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జోయెల్ డేవిస్ మాట్లాడుతూ, సొసైటీఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో నిర్వహించిన సంకల్ప్ సురక్షణ్ రన్, 2030 నాటికి పిల్లలపై వేధింపులకు వ్యతిరేకంగా శూన్యం సహనం అనే భాగస్వామ్య లక్ష్యం కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని మన పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడంలో కీలకమైన అడుగన్నారు.

పిల్లలకు విజ్ఞానం, తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసంతో కూడిన జీవితాన్ని గడపడానికి సన్నద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్‌సిఎస్‌సి జనరల్ సెక్రటరీ రమేష్ కాజా, సీడీవర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎండి సీఈఓ వెంకటరామ్ వసంతవాడ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

గంజాయి మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ

- కత్తితో దాడి, ఇద్దరికి తీవ్రగాయాలు

సైదాబాద్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): గంజాయి మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ కత్తిపోట్లకు దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సింగరేణికాలనీ ఘనపురం గుడిసెలలో నివాసముంటూ కేటరింగ్ పనులు నిర్వహించే కాత్రవత్ జగన్(17) అంగోతు హర్ష(20), మధు, చంటిలు శనివారం రాత్రి చంద్రాయణగుట్టలో డిన్నర్‌కు వెళ్లి తిరిగివచ్చారు. అందరూ కలిసి జగన్ ఇంటి వద్ద కూర్చొని మాట్లాడుకుంటున్నారు. ఇంతలో అదే ప్రాంతంలో ఉండే మరో స్నేహితుడు ఆటోడ్రైవర్ ముదావత్ సురేష్(20) కత్తితో వచ్చి ఘర్షణకు దిగాడు. జగన్‌పై సురేష్ కత్తితో దాడి చేసేందుకు యత్నించగా అడ్డుకునేందుకు యత్నించిన హర్ష చాతికి గాయాలయ్యాయి. వెంటనే స్నేహితులు హర్షను స్థానికంగా ఆస్పత్రికి తరలించారు. అనంతరం తిరిగి జగన్ ఇంటికి మధు, చంటిలు వచ్చి కూర్చోని మాట్లాడుకుంటున్నారు. వాళ్లను గమనించిన సురేష్ అక్కడికి వచ్చి మరోసారి జగన్‌పై కత్తితో దాడికి యత్నించాడు. ప్రతిఘటించిన జగన్ అదే కత్తితో సురేష్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. వెంటనే స్థానికులు సురేష్‌ను చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గంజాయి మత్తులోనే ఈ దాడులు జరిగాయని తెలుస్తోంది.



ప్రమాదకరంగా కారు నడిపిన నిందితులు

ప్రమాదకరంగా కారు నడిపిన వారిపై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): ప్రమాదకరంగా కారు డ్రైవింగ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద ఓ వ్యక్తి తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా కారు నడపడంత పాటు ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టారు. వీడియో ఆధారంగా జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వాహనం నంబర్ ఆధారంగా విచారణ చేయగా కారు నడిపిన వారు విద్యార్థులని తేలింది. మలక్‌పేటకు చెందిన మహ్మద్ అబ్దుల్ ఖాదర్, నాంపల్లికి చెందిన అన్నాస్ అహ్మదుద్దిన్, బంజారాహిల్స్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ రాహత్‌లను అరెస్టు చేసి వారు నడిపిన కారును స్వాధీనం చేసుకున్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహం ఆవిష్కరణ

హైదర్‌నగర్, ఫిబ్రవరి23 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో వాల్మీకి బోయ కిషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేశారు. ఆదివారం నిర్వహించిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరై కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, వాల్మీకి గొప్పవ్యక్తి అని, సంస్కృత సాహిత్యంలో పేరుగాంచిన మహాకవి, రామాయణం రాశాడని కొనియాడారు. కార్యక్రమంలో మారగుండం కార్పొరేటర్ అద్దాల స్వామి, వాల్మీకి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రేపల్లెకృష్ణ, స్టేట్ ప్రధాన కార్యదర్శి జ్యోతి, బోయ నగేష్, తిమ్మప్ప పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఎమ్మెల్యేని కలిసిన రాంనరేష్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్

హైదర్‌నగర్ డివిజన్ రాంనరేష్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యకవర్గ సభ్యులు ఆదివారం వివేకానందనగర్‌లో కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీని కలిశారు. నూతన అసోసియేషన్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, స్థానికంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరలోనే పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పోతుల రాజేందర్, అంబాదాసు, కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు చాట్ల రవి, ప్రధాన కార్యదర్శి రాజీరెడ్డి, జాయింట్ సెక్రటరీలు సత్యనారాయణ, చంద్రయ్య, జాయింట్ సెక్రటరీలు టెంపుల్ నరేష్, రాజీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సంగీతసేవ.. నాదయాగం

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): హరిహర గాన సభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక.. సంగీత కార్యక్రమాల్లో భాగంగా సంగీత సేవ.. నాదయాగం నిర్వహించారు. భెల్ టౌన్‌షిప్‌లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని దశావతార మండపంలో మాఘమాస సంగీత సేవ, కనులపండువగా జరిగింది. దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను మహామండపంలో ఏర్పాటు చేసిన పుష్పపీఠంపై అలంకరించి పూజలు చేశారు. సంగీత కళాకారులు, వాగ్గేయకారులు కీర్తనలు ఆలపించగా భగవతార్‌లు నృత్యరూపకంలో ఉత్సవాన్ని నిర్వహించారు. హరిహర గానసభ కన్వీనర్ చిదంబరం, దేవాలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామి ఆలయంలో దశావతార మండపంలో ఉత్సవం

కొండాపూర్ ప్రేమ్‌నగర్‌లో ఫాగింగ్

గచ్చిబౌలి,ఫిబ్రవరి23(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ ప్రేమ్‌నగర్‌లో దోమల నివారణ చర్యలు అధికారులు చేపట్టారు. చాలా కాలంగా స్థానికులు దోమల బెడద ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేయడంతో శని, ఆదివారాల్లో ప్రేమ్‌నగర్‌లో విస్తృతంగా ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, అధికారులకు పలుమార్లు ఫోన్‌చేస్తే తప్ప కాలనీలో ఫాగింగ్ చేయడం లేద ని, ఇప్పటికైనా రెండుమూడు రోజులకోసారైన ఫాగింగ్ నిర్వహించాలని వారు కోరారు.



ప్రేమ్‌నగర్‌లో ఫాగింగ్ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

మంటలు చెలరేగడంతో కాలి బూడిదైన బస్సు

గాజులరామారం, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): పార్కింగ్ చేసి ఉన్న నూతన బస్సులో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. సూరారంలోని కట్టమైసమ్మ దేవాలయం సమీపంలో పోర్టుమోనో కంపెనీకి చెందిన నిలిపి ఉన్న బస్సులో ఒకేసారి మంటలు చెలరేగాయి. ఇది గమనించిన స్థానికులు అగ్ని మాపక సిబ్బందికి ఫిర్యాదు చేశారు. అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.



మంటల్లో కాలిపోతున్న బస్సు



సీఎం రేవంత్‌రెడ్డితో శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ పూజిత

బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం

మియాపూర్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను ప్రారంభించడంపై సీఎం రేవంత్‌రెడ్డిని, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్‌ను ఆదివారం జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ పూజిత కలిసి ధన్యవాదాలు తెలిపారు.

జగదీశ్వర్‌గౌడ్‌కు సన్మానం

గచ్చిబౌలి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపికైన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌ను శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సత్యం గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ ఆదివారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్కును సందర్శించి అనంతరం మాట్లాడుతున్న జనసేన నాయకులు

శేరిలింగంపల్లిలో డంపింగ్‌యార్డులుగా పార్కులు

మియాపూర్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొన్ని పార్కులు డంపింగ్‌యార్డులుగా తలపిస్తున్నాయని శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇన్‌చార్జి మాధవరెడ్డి అన్నారు. 'నమస్తే శేరిలింగంపల్లి' అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మైత్రినగర్ పార్కును జనసేన పార్టీ నాయకులతో కలిసి మాధవరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్కులో చెత్తచెదారం నిండిపోయి డంపింగ్‌యార్డుగా తయారు అయిందన్నారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కారం కోసం జనసేన కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో చందానగర్, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అరుణ్‌కుమార్,సుధాకర్, పార్టీ జనరల్ సెక్రటరీ నిరంజన్, కాలనీవాసులు ఉన్నారు.

గంజాయి మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ

- కత్తితో దాడి, ఇద్దరికి తీవ్రగాయాలు

సైదాబాద్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): గంజాయి మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ కత్తిపోట్లకు దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సింగరేణికాలనీ ఘనపురం గుడిసెలలో నివాసముంటూ కేటరింగ్ పనులు నిర్వహించే కాట్రవత్ జగన్(17) అంగోతు హర్ష(20), మధు, చంటిలు శనివారం రాత్రి చంద్రాయణగుట్టలో డిన్నర్‌కు వెళ్లి తిరిగివచ్చారు. అందరూ కలిసి జగన్ ఇంటి వద్ద కూర్చొని మాట్లాడుకుంటున్నారు. ఇంతలో అదే ప్రాంతంలో ఉండే మరో స్నేహితుడు ఆటోడ్రైవర్ ముడావత్ సురేష్(20) కత్తితో వచ్చి ఘర్షణకు దిగాడు. జగన్‌పై సురేష్ కత్తితో దాడి చేసేందుకు యత్నించగా అడ్డుకునేందుకు యత్నించిన హర్ష చాతికి గాయాలయ్యాయి. వెంటనే స్నేహితులు హర్షను స్థానికంగా ఆస్పత్రికి తరలించారు. అనంతరం తిరిగి జగన్ ఇంటికి మధు, చంటిలు వచ్చి కూర్చొని మాట్లాడుకుంటున్నారు. వాళ్లను గమనించిన సురేష్ అక్కడికి వచ్చి మరోసారి జగన్‌పై కత్తితో దాడికి యత్నించాడు. ప్రతిఘటించిన జగన్ అదే కత్తితో సురేష్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. వెంటనే స్థానికులు సురేష్‌ను చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గంజాయి మత్తులోనే ఈ దాడులు జరిగాయని తెలుస్తోంది.

మంటలు చెలరేగడంతో కాలి బూడిదైన బస్సు



మంటల్లో కాలిపోతున్న బస్సు

గాజులరామారం, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): పార్కింగ్ చేసి ఉన్న నూతన బస్సులో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. సూరారంలోని కట్టమైసమ్మ దేవాలయం సమీపంలో పోర్టుమోనో కంపెనీకి చెందిన బస్సు నిలిపి ఉన్న బస్సులో ఒకేసారి మంటలు చెలరేగాయి. ఇది గమనించిన స్థానికులు అగ్ని మాపక సిబ్బందికి ఫిర్యాదు చేశారు. అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.



ప్రమాదకరంగా కారు నడిపిన నిందితులు

ప్రమాదకరంగా కారు నడిపిన వారిపై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): ప్రమాదకరంగా కారు డ్రైవింగ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద ఓ వ్యక్తి తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా కారు నడపడంతో పాటు ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టారు. వీడియో ఆధారంగా జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వాహనం నంబర్ ఆధారంగా విచారణ చేయగా కారు నడిపిన వారు విద్యార్థులని తేలింది. మలక్‌పేటకు చెందిన మహ్మద్ అబ్దుల్ ఖాదర్, నాంపల్లికి చెందిన అన్సాస్ అహ్మదుద్దిన్, బంజారాహిల్స్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ రాహత్‌లను అరెస్టు చేసి వారు నడిపిన కారును స్వాధీనం చేసుకున్నారు.

మరాఠా యుద్ధ విన్యాసాలు గొప్పవి : ఈటల

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): దేశంలో హిందూ ధర్మస్థాపన కోసం మరాఠా యోధులు చేసిన యుద్ధ విన్యాసాలు చాలా గొప్పవని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘంలోని సినీ ప్లానెట్ థియేటర్‌లో చావా సినిమా ప్రత్యేక షోను కొంపల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడు పి.సతీష్‌సాగర్ ఆధ్వర్యంలో ప్రజలు, బీజేపీ నాయకులతో కలిసి ఎంపీ ఈటల వీక్షించారు. నేటి తరానికి ఇలాంటి సినిమాలను చూపించాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీరాజ్, బీజేపీ నాయకులు రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దారులన్నీ మూసేస్తే

ప్రయాణం ఎలా?

- అన్నివైపులా ఒకేసారి అభివృద్ధి పనులు
- ప్రణాళికా లోపంతో వాహనదారులకు ఇబ్బందులు
- 500 మీటర్ల దూరానికి.. అరగంట ప్రయాణం
- రాత్రివేళ.. అంతా అయోమయం





మియాపూర్ సమీపంలో మూసివేసిన రోడ్లు

మియాపూర్, ఫిబ్రవరి23 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ చుట్టూ అభివృద్ధి పేరుతో రహదారులను మూసేసి అనేక బస్తీలు, కాలనీల్లో రోడ్ల మరమ్మతులు చేపడుతుండడంతో వాహనదారులు నిత్యం నరకయాతన పడుతున్నారు. అన్ని వైపులా ఒకేసారి పనులు చేపడుతుండడంతో ఎటు వెళ్లాల్లో తెలియక ప్రజలు అవస్థలు వర్ణనాతీతం. ప్రధానంగా నిత్యం రద్దీగా ఉండే రహదారుల నిర్మాణం చేపట్టేటప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను చూపాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోక పోవడంతో ట్రాఫిక్ సమస్యతో నిత్యం వాహన దారులతో పాటు బాటసార్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హెచ్ఎంటీ స్వర్ణపురి ప్రాంతంలో గుంతల మయంగా మారిన రహదారిలో నూతన రోడ్డు నిర్మాణం చేపట్టి దాదాపు రెండువారాలవుతుంది. ఈ ప్రాంతంలో ఉన్న రెండు రోడ్లను పూర్తిగా మూసివేశారు. అంతర్గత రహదారుల్లో డ్రైనేజీ చేపట్టి ఆ రోడ్లను మూసివేశారు. అర్ధరాత్రి బండరాళ్లు పెట్టి మూసివేయడంతో పగలు తెరిచి ఉండి రాత్రి మూసివేయడంతో వాహన దారుల సమయం అంతా వృథా అవుతోంది. జేపీఎన్‌నగర్ నుంచి మియాపూర్‌కు వెళ్లే రహదారిని రోడ్ల నిర్మాణం కోసం పూర్తిగా మూసివేశారు. ప్రశాంత్ నగర్‌లో ప్రతీరోజు విద్యుత్ మరమ్మతు ల కోసం ఓ రహదారిని మూసి పనులు చేస్తున్నారు. ప్రశాంత్‌నగర్ నుంచి కృషినగర్‌మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిని పూర్తిగా మూసివేశారు. అదేవిధంగా మియాపూర్ 9వ జాతీయ రహదారిపై మదీనగూడ నుంచి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు రోడ్డు పనుల్లో సుమారు 3 కి.మీ మేర నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బీహెచ్ఈఎల్ చౌరస్తాలో చేపడుతున్న ఫ్లైఓవర్ పనులతో ట్రాఫిక్‌కు ఇబ్బంది తలెత్తుతుంటే పటాన్‌చెరు నుంచి చందానగర్‌కు వచ్చే రహదారిలో మంజీర పైపులైను పనులు, సర్వీస్‌రోడ్డు పనులతో 500 మీటర్ల దూరానికి అరగంట ప్రయాణించాల్సి వస్తోంది. మియాపూర్ ఆల్విన్‌చౌరస్తా సమీపంలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఆనుకుని ఫుట్‌పాత్ వ్యాపారాలు చేయడంతో తీవ్ర ట్రాఫిక్‌జాం అవుతోంది. రోడ్లుమూసివేయడం ప్రత్యామ్నాయ మార్గాలు చూపక పోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తవ్వేసి వదిలేస్తున్నారు



అభివృద్ధి పనుల పేరుతో కొన్ని ప్రాంతాల్లో రోడ్లు తవ్వేసి నెలల తరబడి వదిలేస్తున్నారు. దీంతో ఆ రహదారిలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకుండా రోడ్డుకి అడ్డుగా మట్టికుప్పలు పోసి మూసివేస్తున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

- బొడ్డు వెంకటేశ్వరరావు, మియాపూర్

అందుబాటులోకి తీసుకొస్తాం



రోడ్డు పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. పనులు జరిగే సమయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.

- ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ కార్పొరేటర్

వాల్మీకి మహర్షి విగ్రహం ఆవిష్కరణ



వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఫిబ్రవరి23 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జన్మభూమి కాలనీలో వాల్మీకి బోయ కిషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేశారు. ఆదివారం నిర్వహించిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరై కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, వాల్మీకి గొప్పవ్యక్తి అని, సంస్కృత సాహిత్యంలో పేరుగాంచిన మహాకవి, రామాయణం రాశాడని కొనియాడారు. కార్యక్రమంలో మారగుండం కార్పొరేటర్ అద్దాల స్వామి, వాల్మీకి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రేపల్లెకృష్ణ, స్టేట్ ప్రధాన కార్యదర్శి జ్యోతి, బోయ నగేష్, తిమ్మప్ప పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన రాంనరేష్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్

హైదర్‌నగర్ డివిజన్ రాంనరేష్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యకవర్గ సభ్యులు ఆదివారం వివేకానందనగర్‌లో కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీని కలిశారు. నూతన అసోసియేషన్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, స్థానికంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరలోనే పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పోతుల రాజేందర్, అంబాదాసు, కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు చాట్ల రవి, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, జాయింట్ సెక్రటరీలు సత్యనారాయణ, చంద్రయ్య, జాయింట్ సెక్రటరీలు టెంపుల్ నరేష్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి స్టేడియంలో 2కే, 5కే రన్



జెండా ఊపి రన్‌లు ప్రారంభిస్తున్న సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్, ఎన్‌జీఓ సంస్థ వ్యవస్థాపకురాలు, హేమలత విజయరాఘవన్



రన్‌లో పాల్గొన్న ఉత్సాహవంతులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పిల్లల భద్రత, విద్యను పెంపొందించే ప్రయత్నంలో భాగంగా సంకల్ప ఎన్‌జీఓ సంస్థ ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో 2కే, 5కే రన్ నిర్వహించారు. రన్‌లో సుమారు 1700 మంది ఉత్సాహవంతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి.జోయెల్ డేవిస్, సంకల్ప ఎన్‌జీఓ సంస్థ వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు హేమలత విజయరాఘవన్ హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జోయెల్ డేవిస్ మాట్లాడుతూ, సొసైటీఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో నిర్వహించిన సంకల్ప్ సురక్షణ్ రన్, 2030 నాటికి పిల్లలపై వేధింపులకు వ్యతిరేకంగా శూన్యం సహనం అనే భాగస్వామ్య లక్ష్యం కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని మన పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడంలో కీలకమైన అడుగన్నారు.

పిల్లలకు విజ్ఞానం, తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసంతో కూడిన జీవితాన్ని గడపడానికి సన్నద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్‌సిఎస్‌సి జనరల్ సెక్రటరీ రమేష్ కాజా, సీడీవర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎండి సీతాఓ వెంకటరామ్ వసంతవాడ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ముస్తాబైన శైవ క్షేత్రాలు

భెల్ యోగేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు



భెల్ టౌన్‌షిప్‌లోగల యోగేశ్వర స్వామి దేవాలయం,



భెల్ టౌన్‌షిప్‌లోని బాబా మందిరంలో రుద్రపారాయణం చేస్తున్న భక్తులు



భెల్ టౌన్‌షిప్‌లోగల గర్భగుడిలోని శివలింగం

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): నీలకంఠుడికి ఏడాదికోసారి నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీ, ఎల్ఐజీ, విద్యుత్ నగర్‌లలో గల శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. శివరాత్రి నాడు జాగారం ఉండి ఓంకార స్వరూపుడైన పరమశివుడిని పూజిస్తే సర్వదోషాలు తొలగిపోతాయనే నమ్మకంతో పరమేశ్వరుడిని పూజించడం జరుగుతోంది. దీంతో అన్ని శైవక్షేత్రాల్లో మహోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భెల్ టౌన్‌షిప్‌లో ఐదు దశాబ్దాల చరిత్ర గల యోగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నుంచి ఐదురోజుల పాటు బ్రహ్మోత్సవాలను ఆలయ ప్రధాన అర్చకుడు వల్లంభట్ల దత్తుశర్మ ఆధ్వర్యంలో విశేషపూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలోగల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, అయప్ప స్వామి దేవాలయం, విశ్వకర్మ దేవాలయాల్లో గల ఈశ్వర అంతరాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

ఎంఐజీ కాలనీలో...

భెల్ ఎంఐజీ కాలనీలోగల లలిత కనకదుర్గా జ్ఞాన సరస్వతి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి ఘనంగా నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే మహోత్సవాలు విశేష పూజలతో ముగుస్తాయి. విద్యుత్ నగర్‌లోగల వివిధ ఆలయాల్లో శివరాత్రి మహోత్సవాలను నిర్వహించనున్నారు. ఎంఐజీకాలనీలో గల శివాలయం, రామాలయం, మల్లికార్జునస్వామి ఆలయాల్లో ఉత్సవాలు ప్రారంభించారు. ఐదు రోజుల పాటు జరిగే మహోత్సవాలకు ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, ముగ్గులనువేసి కల్యాణ కాంతులను తీసుకువచ్చారు.

బాబా మందిరంలో రుద్రపారాయణం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భెల్ టౌన్‌షిప్‌లో గల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో త్రయంబక రుద్రపారాయణం నిర్వహించారు. బాబా మందిరంలో పారాయణం నిర్వహించి భజనలు చేశారు. భక్తులు, సేవా సమితీ సభ్యులు ఇంద్రేశం గ్రామంలో గల ఇంద్రేశ్వరస్వామి ఆలయంలో మహాలింగానికి అభిషేక పారాయణం చేశారు.

జ్ఞానసరస్వతీ ఆలయంలో పూజలు

విద్యాదేవిగా పూజలందుకుంటున్న జ్ఞాన సరస్వతీ అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవాలయ అంతరాలయంలో గల సరస్వతీ అమ్మవారికి మూల నక్షత్రం సందర్భంగా సరస్వతీ మాతాకి నిత్యపూజలు, విశేష అభిషేకం జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య హోమం, అర్చనలు జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి భూమిపూజ

హైదర్‌నగర్, ఫిబ్రవరి23 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్ కాలనీ డివిజన్ చంద్రమ్మకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వెంకటేష్, పలనియమ్మ, బాలరాజు, యాదగిరి, రమేష్, సత్తిబాబు, రాజు, ఆంజనేయులు, రాజారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామి ఆలయంలో దశావతార మండపంలో ఉత్సవం

వైభవంగా సంగీతసేవ.. నాదయాగం

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): హరిహర గాన సభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక.. సంగీత కార్యక్రమాల్లో భాగంగా సంగీత సేవ.. నాదయాగం నిర్వహించారు. భెల్ టౌన్‌షిప్‌లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని దశావతార మండపంలో మాఘమాస సంగీత సేవ, కనులపండువగా జరిగింది. దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను మహామండపంలో ఏర్పాటు చేసిన పుష్పపీఠంపై అలంకరించి పూజలు చేశారు. సంగీత కళాకారులు, వాగ్గేయకారులు కీర్తనలు ఆలపించగా భగవతార్‌లు నృత్యరూపకంలో ఉత్సవాన్ని నిర్వహించారు. హరిహర గానసభ కన్వీనర్ చిదంబరం, దేవాలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ప్రేమ్‌నగర్‌లో ఫాగింగ్ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

కొండాపూర్ ప్రేమ్‌నగర్‌లో ఫాగింగ్

గచ్చిబౌలి,ఫిబ్రవరి23(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ ప్రేమ్‌నగర్‌లో దోమల నివారణ చర్యలు అధికారులు చేపట్టారు. చాలా కాలంగా స్థానికులు దోమల బెడద ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేయడంతో శని, ఆదివారాల్లో ప్రేమ్‌నగర్‌లో విస్తృతంగా ఫాగింగ్ చేశారు.

వ్యక్తి అదృశ్యం

హయత్‌నగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటికి వెళ్లిన తన భర్త ఇంతవరకు తిరిగి రాలేదని భార్య హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేటలోని శాంతినగర్ నివాసి కాజపాక శ్రీనివాస్(32) రోజువారి కూలీ. ఆరేళ్ల క్రితం మమతతో వివాహం జరగగా ఇద్దరు పిల్లలున్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసైన శ్రీనివాస్ మద్యం మత్తులో భార్య మమతతో గొడవపడుతున్నాడు. శనివారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన భర్త శ్రీనివాస్ ఇంతవరకు తిరిగి రాలేదని అతని భార్య మమత హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

మతిస్థిమితం లేని మహిళ..

హయత్‌నగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): తన అక్క కుమారుని ఇంటికి వచ్చిన మతిస్థిమితంలేని మహిళ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని వరుసకు కుమారుడైన వాకిటి వెంకటేష్‌రెడ్డి హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చౌటుప్పల్ ప్రాంత నివాసి నోముల అలివేలు(43)ఈనెల 2న హయత్‌నగర్‌లోని ప్రగతినగర్‌లో నివాసముంటున్న తన అక్క కుమారుడైన వాకిటి వెంకటేష్‌రెడ్డి ఇంటికి వచ్చింది. కొంతకాలంగా ఆమెకు మతిస్థిమితం సరిగ్గా ఉండడం లేదు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లిన అలివేలు తిరిగి రాకపోవడంతో వెంకటేష్‌రెడ్డి హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం చేసిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విష వాయువుల ఘాటుతో
ఉక్కిరిబిక్కిరి
జీడిమెట్లలో కెమికల్ కంపెనీల నిర్లక్ష్యం


విషవాయువులను వదులుతున్న ఓ పరిశ్రమ

- పత్తాలేని పీసీబీ అధికారులు
- నాలాల్లోకి యథేచ్ఛగా పారుతున్న వ్యర్థ రసాయన జలాలు

జీడిమెట్ల, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలు విష వాయువులను యథేచ్ఛగా గాలిలోకి వదిలేస్తున్నాయి. ప్రాణాంతకమైన వ్యర్థ జలాలను పట్టపగలే నాలాల్లోకి డంపింగ్ చేస్తున్నాయి. ఈ విష రసాయన వ్యర్థ జలాలు, విషవాయువుల ఘాటుతో ఇక్కడ నివసిస్తున్న ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. అంతటు టని వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ పరిశ్రమలపై నిత్యం నిఘా పెట్టాల్సిన కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. రాత్రిపూట నిఘా పెట్టడానికి ఏర్పాటు చేసిన పీసీబీ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూడా కనుమరుగైపోయారు. ఈ విషయంలో పీసీబీ అధికారుల తీరుపై కొందరు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమల నుంచి వెలువడుతున్న విషవాయువులను లెక్కించడానికి గతంలో ఎయిర్ మానిటరింగ్ మిషన్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ విధానానికి పీసీబీ అధికారులు తిలోదకాలు ఇవ్వడంతో కెమికల్ కంపెనీలకు అడిందే ఆట పాడిందే పాటగా సాగుతుంది. జీడిమెట్ల, గాంధీనగర్ బాలానగర్ పారిశ్రామికవాడల్లో దాదాపు వందకు పైగా కెమికల్ కంపెనీలు ఉన్నాయి. వీటిలో బల్క్స్, ఫార్మా, ఫార్ములేషన్ వంటి కంపెనీలు ఉన్నాయి. ప్రతి పరిశ్రమ పీసీబీ, ప్రభుత్వ గ్రీన్‌ట్రిబ్యునల్ నిబంధనలను అనుసరించాలి కానీ ఉత్పత్తులను కొనసాగించాలి. కొన్ని పరిశ్రమలు ఇప్పటికీ కూడా ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదు. ఫలితంగా ఈ విష వాయువులను పీల్చలేక సమీప బస్తీలు, కాలనీల ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు.

నిఘా లోపం..

కుత్బుల్లాపూర్ ప్రాంతంలోని ప్రజలు రసాయన పరిశ్రమలు విడుదల చేస్తున్న విషవాయువులు, రసాయన వ్యర్థ జలాలతో తీవ్రమైన అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్రధానంగా సాకేత కెమికల్స్, శోధన లేబొరేటరీస్, శ్రీపతి కెమికల్స్, వసంత కెమికల్, దీపక్ నైట్రేట్, ఆరోరాఫార్మా, హెటిరోఫార్మా, విర్చోల్యాబ్స్, సాయినారాఫార్మా, ఏఆర్ఎన్ లైఫ్ సైన్స్, నానోస్పెల్యాబ్స్, గ్రాన్యూల్స్ ఇండియా, సువెన్‌ఫార్మా, వసుధఫార్మా వంటి అనేక పరిశ్రమలు విషవాయువులను వదులుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటిపై నిఘా పెట్టాల్సిన పీసీబీ అధికారులు యాజమాన్యాలతో మిలాఖత్ అయిపోవడంతోనే ప్రజలకు ప్రాణసంకటంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే నిబంధనలు పాటించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమలను మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు.



చర్యలు తీసుకుంటున్నాం

రసాయన పరిశ్రమలపై నిత్యం నిఘా పెడుతున్నాం. నిబంధనలు పాటించని పరిశ్రమలను తప్పకుండా మూసివేస్తాం. ఇప్పటికే అనేక పరిశ్రమలకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అనుమతులకు మించి ఉత్పత్తులను కొనసాగించే పరిశ్రమలను తప్పకుండా మూసివేస్తాం. ప్రతి పరిశ్రమ విధిగా ఎయిర్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలకు ఇబ్బంది కలిగించే వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవు.

- రాజేందర్, పీసీబీ ఈఈ


పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా : మాజీ ఎమ్మెల్యే

గాజులరామారం, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని బాలయ్యనగర్‌లో రేణుకాఎల్లమ్మదేవి 21వ వార్షికోత్సవంలో జరిగిన పూజల్లో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నగేష్, శ్యామ్ సుందర్, గంగారామ్, ప్రేమ్‌కుమార్, బాలాజీ, చిన్న పాల్గొన్నారు.

నేటి నుంచి శివరాత్రి ఉత్సవాలు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): సూరారం ప్రధాన రహదారిలో గల ఉమామహేశ్వరాలయంలో సోమవారం నుంచి శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ తెలిపారు. తొలిరోజు ఉమామహేశ్వరుల కల్యాణం జరుగుతుందని, భక్తులు పెద్దఎత్తున పాల్గొనాల్సిందిగా కోరారు. గత 30 సంవత్సరాలుగా కల్యాణమహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు శంభునిపూజలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.


ఉమామహేశ్వర స్వామి


భరత్ సింహారెడ్డికి సమస్యలు వివరిస్తున్న స్థానికులు

సమస్యలను పరిష్కరిస్తా

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని మాణిక్యనగర్, గార్డెన్ బస్తీల్లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు బస్తీలో ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేస్తున్నారని, విద్యుత్, శానిటేషన్ సమస్యల గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీకి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఆయన శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపీ కృష్ణమాచార్యులు, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, వేణుగోపాల్, రాజేష్, అనీల్, సాయి, నాగమణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దళిత సేన ఓబీసీ అధ్యక్షుడి నియామకం

జీడిమెట్ల, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): జాతీయ దళితసేన ఓబీసీ అధ్యక్షుడిగా గూడ ఐలయ్యగౌడ్ నియమితులయ్యారు. దళితసేన జాతీయ చైర్మన్ జేబీరాజు ఐలయ్యగౌడ్‌ను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఐలయ్యగౌడ్ మాట్లాడుతూ దేశం మొత్తం కులగణన జరిపి బీసీ కులాలవారికి అధికారం దక్కాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.


ఐలయ్యగౌడ్

బోరు పనులు అడ్డుకున్న స్థానికులు

- నిలిపివేసిన రెవెన్యూ అధికారులు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని(గణపతిగుట్ట) సంజయ్‌గాంధీనగర్‌లోని 8వ వీధిలో ఓ ఇంటి యజమాని రోడ్డుకు దగ్గరగా బోరు వేస్తుండగా స్థానికులు అడ్డుకుని, రెవెన్యూ అధికారులకు సమాచారాన్ని అందించారు. దీనివల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు బోరు పనులను నిలిపివేయించారు. దీంతో స్థానికులకు బోరు వేస్తున్న ఇంటి యజమానికి మధ్య వాగ్వాదం జరిగింది. ఇది గమనించిన కొందరు బస్తీవాసులు జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. దీంతో వివాదం సద్దుమణిగింది.


రోడ్డుపై వేస్తున్న బోరు


రోడ్డు పక్కనే పేరుకుపోయిన చెత్త

చెత్తను తొలగించరా?

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): నిత్యం ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే రహదారిలో చెత్తపేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. సూరారం డివిజన్ నెహ్రూనగర్ బొందలగడ్డ కాంపౌండ్‌వాల్ పక్కనే బస్తీవాసులు చెత్తను వేయడంతో గుట్టలుగా పేరుకుపోయింది. ఈ రోడ్డు హెచ్ఎంటీకాలనీకి వెళ్తుంది. 45 ఫీట్ రోడ్డు కావడం, పేరుకుపోయిన చెత్తను కుక్కలు, పందులు రోడ్డు మధ్యలోకి తీసుకురావడంతో నడిచేందుకు వీలులేకుండా పోతుంది. సంబంధిత అధికారులు, సిబ్బందికి ఎన్నిమార్లు మొరపెట్టుకొన్నా పట్టించుకోవడం లేదని, ఇక్కడ చెత్తవేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మంటలు చెలరేగడంతో కాలి బూడిదైన బస్సు

గాజులరామారం, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): పార్కింగ్ చేసి ఉన్న నూతన బస్సులో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. సూరారంలోని కట్టమైసమ్మ దేవాలయం సమీపంలో పార్కింగ్ చేసిన ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన నిలిపి ఉన్న బస్సులో ఒకేసారి మంటలు చెలరేగాయి. ఇది గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి ఫిర్యాదు చేశారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.


మంటల్లో కాలిపోతున్న బస్సు


సమావేశానికి హాజరుకావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కోరుతున్న దళిత ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు

భారత రాజ్యాంగాన్ని పార్యాంశాల్లో చేర్చాలి

దుండిగల్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): దళిత సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని 6వ నుంచి 10వ తరగతి వరకు ప్రత్యేక పాఠ్యాంశాలుగా చేర్చాలని దళిత ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం నిత్య పూలమాల కార్యక్రమం మూడు వందల రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మార్చి 1 శనివారం ఉదయం 11 గంటలకు సూరారంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రావు భవన్‌లో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని దళిత ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు ఆదివారం ఆయనను కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.జేమ్స్, అశోక్, అమర్‌బాబు, ఐలయ్య, రత్నం, యాదగిరి ఉన్నారు.

ఘనంగా శివలింగ ప్రతిష్టాపన

దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఆదివారం శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ పూజల్లో దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంబీపూర్ కృష్ణ, నాయకులు కుంటి నాగరాజు, సుధాకర్‌రెడ్డి, జక్కుల శ్రీనివాస్, నల్లారి కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, జీతయ్య, తిరుమలేష్, మురళీ, అశోక్, లక్ష్మణ్, ఈశ్వర్, గ్రామ ప్రజలున్నారు.


ప్రమాదకరంగా కారు నడిపిన విందితులు

ప్రమాదకరంగా కారు నడిపిన వారిపై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): ప్రమాదకరంగా కారు డ్రైవింగ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద ఓ వ్యక్తి తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా కారు నడపడంతో పాటు ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టారు. వీడియో ఆధారంగా జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వాహనం నంబర్ ఆధారంగా విచారణ చేయగా కారు నడిపిన వారు విద్యార్థులని తేలింది. మలక్‌పేటకు చెందిన మహ్మద్ అబ్దుల్ ఖాదిర్, నాంపల్లికి చెందిన అన్వాస్ అహ్మద్‌ఖాన్, బంజారాహిల్స్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ రహాన్‌లను అరెస్టు చేసి వారు నడిపిన కారును స్వాధీనం చేసుకున్నారు.

వ్యక్తి అదృశ్యం

హయత్‌నగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటికి వెళ్లిన తన భర్త ఇంతవరకు తిరిగి రాలేదని భార్య హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేటలోని శాంతినగర్ నివాసి కాజపాక శ్రీనివాస్(32) రోజువారి కూలీ. ఆరేళ్ల క్రితం మమతతో వివాహం జరగగా ఇద్దరు పిల్లలున్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసైన శ్రీనివాస్ మద్యం మత్తులో భార్య మమతతో గొడవపడుతున్నాడు. శనివారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన భర్త శ్రీనివాస్ ఇంతవరకు తిరిగి రాలేదని అతని భార్య మమత హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు.


కాజపాక శ్రీనివాస్

మతిస్థిమితం లేని మహిళ..

హయత్‌నగర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): తన అక్క కుమారుని ఇంటికి వచ్చిన మతిస్థిమితం లేని మహిళ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని వరుసకు కుమారుడైన వాకిటి వెంకటేష్‌రెడ్డి హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చౌటుప్పల్ ప్రాంత నివాసి నోముల అలివేలు(43)ఈనెల 2న హయత్‌నగర్‌లోని ప్రగతినగర్‌లో నివాసముంటున్న తన అక్క కుమారుడైన వాకిటి వెంకటేష్‌రెడ్డి ఇంటికి వచ్చింది. కొంతకాలంగా ఆమెకు మతిస్థిమితం సరిగ్గా ఉండడం లేదు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లిన అలివేలు తిరిగి రాకపోవడంతో వెంకటేష్‌రెడ్డి హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం చేసిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


నోముల అలివేలు

గంజాయి మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ

- కత్తితో దాడి, ఇద్దరికి తీవ్రగాయాలు

సైదాబాద్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): గంజాయి మత్తులో స్నేహితుల మధ్య మరణ కత్తిపోట్లకు దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సింగరేణికాలనీ మనబూరు గుడిసెలలో నివాసముంటూ కేటరింగ్ పనులు నిర్వహించే కాట్రవత్ జగన్(17) అంగోతు హర్ష(20), మధు, చంటిలు శనివారం రాత్రి చంద్రాయణగుట్టలో డిన్నర్‌కు వెళ్లి తిరిగివచ్చారు. అందరూ కలిసి జగన్ ఇంటి వద్ద కూర్చొని మాట్లాడుకుంటున్నారు. ఇంతలో అదే ప్రాంతంలో ఉండే మరో స్నేహితుడు ఆటోడ్రైవర్ ముడావత్ సురేష్(20) కత్తితో వచ్చి మధ్యకు దిగాడు. జగన్‌పై సురేష్ కత్తితో దాడి చేసేందుకు యత్నించగా అడ్డుకునేందుకు యత్నించిన హర్ష చాతికి గాయాలయ్యాయి. వెంటనే స్నేహితులు హర్షను స్థానికంగా ఆస్పత్రికి తరలించారు. అనంతరం తిరిగి జగన్ ఇంటికి మధు, చంటిలు వచ్చి కూర్చొని మాట్లాడుకుంటున్నారు.

వాళ్లను గమనించిన సురేష్ అక్కడికి వచ్చి మరోసారి జగన్‌పై కత్తితో దాడికి యత్నించారు. ప్రతిఘటించిన జగన్ అదే కత్తితో సురేష్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. వెంటనే స్థానికులు సురేష్‌ను చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గంజాయి మత్తులోనే ఈ దాడులు జరిగాయని తెలుస్తోంది.

26న ఆలయంలో ప్రత్యేక పూజలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘంలోని జయభేరి పార్కు అన్నపూర్ణ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు బుధవారం ఉదయం 4.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి జరిగే పూజలకు భక్తులుహాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ 11కేవీ, గాజులరామారం, మహదేవపురం, ఉషోదయ ఫీడర్లలో, ఉషామక్తుహద్ ఫీడర్లలో మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి 4 వరకు ఉషోదయ కాలనీ పేస్-ఎ, చిత్తారమ్మ టెంపుల్ మెయిన్‌రోడ్డు, గాజులరామారం గ్రామం, వెంకటేశ్వర గార్డెన్ వెనుక వైపు, మహారాజ గార్డెన్స్, గాజులరామారం చౌరస్తాలో సోమవారం విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ చైతన్య భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

పేట్‌బషీరాబాద్‌లో..

సమ్మర్ ప్లాన్‌లో భాగంగా రంగారెడ్డిబండ సబ్‌స్టేషన్ పరిధిలోని దుర్గా ఎస్టేట్, జీడిమెట్ల ఫీడర్లలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దుర్గాఎస్టేట్, వెన్నెలగడ్డ, బౌద్ధనగర్, వసుధ అపార్ట్‌మెంట్స్, రామచంద్ర కాలనీల్లో అలాగే మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు జీడిమెట్ల గ్రామం, గ్రీన్ పార్కు, బీమా ప్రైడ్ అపార్ట్‌మెంట్స్, పిస్తాహౌజ్, మెడోస్ ఆస్పత్రి, జీడిమెట్ల గ్రామం మెయిన్ రోడ్డు ఏరియాలో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలన్నారు.


సినిమా చూస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మరాఠా యుద్ధ విన్యాసాలు గొప్పవి : ఈటల

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): దేశంలో హిందూ ధర్మస్థాపన కోసం మరాఠా యోధులు చేసిన యుద్ధ విన్యాసాలు చాలా గొప్పవని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘంలోని సినీ ప్లానెట్ థియేటర్‌లో చావా సినిమా ప్రత్యేక షోను కొంపల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడు వి. సతీష్‌సాగర్ ఆధ్వర్యంలో ప్రజలు, బీజేపీ నాయకులతో కలిసి ఎంపీ ఈటల వీక్షించారు. నేటి తరానికి ఇలాంటి సినిమాలను చూపించాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ శివారెడ్డి, బీజేపీ నాయకులు రాజిరెడ్డి, మాధురి, దుర్గ అశోక్, మధు, మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్‌నాయక్, మహేందర్, తిరుపతి పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని లెనిన్‌నగర్‌లోని ఆలయంలో నూతన శివలింగ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి బీజేపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

- గాజులరామారం (ఆంధ్రజ్యోతి)



రక్తదాన శిబిరం

తోటి వారి ప్రాణాలు నిలిపేలా రక్తదానం చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో ఆదివారం ఆయాన్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

గచ్చిబౌలి స్టేడియంలో 2కే, 5కే రన్


జెండా ఊపి రన్‌ను ప్రారంభిస్తున్న సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్, ఎన్‌జీఓ సంస్థ వ్యవస్థాపకురాలు, హేమలత విజయరాఘవన్


రన్‌లో పాల్గొన్న ఉత్సాహవంతులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పిల్లల భద్రత, విద్యను పెంపొందించే ప్రయత్నంలో భాగంగా సంకల్ప ఎన్‌జీఓ సంస్థ ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో 2కే, 5కే రన్ నిర్వహించారు. రన్‌లో సుమారు 1700 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి.జోయెల్ డేవిస్, సంకల్ప ఎన్‌జీఓ సంస్థ వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు హేమలత విజయరాఘవన్ హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జోయెల్ డేవిస్ మాట్లాడుతూ, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో నిర్వహించిన సంకల్ప్ సురక్షిత్ రన్, 2030 నాటికి పిల్లలపై వేధింపులను వ్యతిరేకంగా కూన్య సమాజం అనే భాగస్వామ్య లక్ష్యం కోసం జరిగిన కార్యక్రమం నిర్వాహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని మన పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడంలో కీలకమైన అడుగన్నారు.

పిల్లలకు విజ్ఞానం, తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసంతో కూడిన జీవితాన్ని గడపడానికి సన్నద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్‌సీఎస్‌సీ జనరల్ సెక్రెటరీ రమేష్ కాజా, సీఈఎఫ్ఎల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎండీ సీతక్క వెంకటరామ్ వసంతవాద, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.